థాంక్స్ టు ట్రెస్

వర్షం రాజకీయ నాయకుడి మనస్సు అని దెయ్యం. వర్షాన్నీ, రాజకీయం మనస్సునూ బేలన్స్‌లో చెరోపళ్లెంలో ఉంచితే —సమానత్వాన్ని చూపటం ఖాయం,

—లాడ్జి గదిలో కూర్చొని కిటికీలోంచి రోడ్డును చూస్తున్నాను రోడ్డు మట్టి గుర్తులతో దర్జాగా ఉంది వర్షం నీళ్ళు సిమెంట్ రోడ్డు గుంటలలో నిలిచి, చిన్నపాటి ఓయసీస్సుల్లా ఉన్నాయ్,

చక్కటి ఆదివారపు నిముషాల్ని వర్షం తినేస్తోంది. వేసుకున్న ప్రోగ్రాం రెక్కలు కట్టుకుని విరిగిపోయి, నాకు అందనంత ఎత్తులో తిరుగుతోంది. ప్రొద్దుట నుండీ ఇప్పటికి పదకొండు సార్లు వర్షాన్ని చేతుల్లోనికి తీసుకొని, మాట్లాడించే ట్రిక్ ఉంటే —

'నిమిష నిమిషానికి మనస్సుల్ని మార్చేసుకొని, తమ ఇష్టంలో ప్రవర్తించే యీ దేశ నాయకుల కంటే బెటర్ నేను. వాళ్ళు మనస్సుల పద్దతులను కాపీ కొడుతున్నా నేను. వాళ్ళ మనస్సుల్ని మరమత్తు చేసే దమ్ములు లేవు గానీ మీకు- నన్ను తిట్టుకుంటారేం దద్దమ్మల్లాగా,' అంటూంది

అప్పుడు ఏం చెప్పాలి దానికి?

తల వొంచాల్సిందేగా?

అందుకనే—

'ఓ వర్షం — ఆగాగి కురుస్తూన్న నువ్వంటే భయం పోటీపడుతున్నావా మా గూర్చి? కానీ, మేం కేర్ చెయ్యం!" అని చెప్పేసి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ, సంతృప్తి పడాల్సిందేగా?

వర్షం చుక్కల మోత ఆగిపోయింది. రోడ్డు సందడిగా వుంది! గుంటల్లోని నీళ్ళు అపుడపుడూ పొంటెన్ నీళ్ళలా పైకి లేస్తూ, రోడ్డు ఖరీదుని తెల్పుతూ ఉంటే నవ్వుగా వుంది.

డ్రస్ చేసుకొని-రోడ్డు మీదకు అడుగు పెట్టటానికి తయారయ్యాను. మళ్ళీ వర్షం. సన్నగా, ధారగా కురుస్తూంది.

'ఛీ, పెదవ వర్షం"

సిగరెట్ వెలిగించాను. జేబులోంచి పర్సు బైటకు తీసి, సురేఖ ఫొటో చూశాను. నవ్వుతూ చూస్తోంది సురేఖ. ఆ చూపులు నా హృదయాన్ని వెచ్చ చేస్తుంటే, సురేఖ లేని ఒంటరి జీవితం నాకు శాపంలా తోస్తోంది,

రమణ్రావ్ చెప్పిన మాట విన్నాను కాదు

వి.ఆర్. శశిధరులు

వర్షం . చలి

చలితోబాటు వెచ్చని సౌధాలను నిర్మించే వాతావరణం ఒంటరిగా వున్న ఆడదాన్నిచూ స్తే మగవాడిలోని రాక్షసుడు పరుగులెత్తే సమయం కానీ, సమయం అమూల్యమైంది కాదా?

'రామం! నువ్వు పెళ్ళి కోసం ఇంటికి వెళుతున్నందుకు సంతోషంగానే ఉంది. కానీ-డిజప్పాయింట్ చేస్తున్నానని అనుకోకు. యిల్లుచూసుకొని-పెళ్ళి చేసుకో. ముందే పెళ్ళి చేసుకుంటే, పెళ్ళాన్ని తెచ్చుకుందామనే నీ ఊహ, తర్వాత చావు దెబ్బ తినాల్సి ఉంటూంది '

'సిల్లీగా మాట్లాడకు నువ్వు' అన్నాను.

'నా ఖర్మను చూస్తున్నావుగదా ఇప్పటి తర్వాత నీ ఖర్మ నాకు తోడు '

'ఇంత పెద్ద పూనా నగరంలో యిల్లు దొరక్కపోవటం నీ బద్ధకం నేనువీకంటే ముందే, పెళ్ళాన్ని తెచ్చుకొంటేగానీ, నీ బద్ధకానికి సిగ్గుపడవ్.'

'బెస్టాఫ్‌లక్' అన్నాడు లక్ మాత్రం చాలా దూరంలో నుంచు ! వెక్కిరిస్తోంది.

పెళ్ళయిన ఆర్నెల్లకు రమణ్రావ్ చిన్న ప్లాట్ కష్టం మీద సంపాదించాడు. మూడ్రోజుల క్రితం పెళ్ళాన్ని తెచ్చుకోవటం కోసం ఇంటికి వెళుతుంటే స్టేషన్‌కి వెళ్ళాను. ట్రైన్ కదులుతూ వుంటే, బెస్టాఫ్ లక్' అన్నాడు-నా పెళ్ళయినెలలు దాటిందని గుర్తుకు తెస్తూ.

నవ్వేను చిన్నగా

కనుమరుగవుతూన్న ట్రైన్ ఆఖరి పెట్టెను చూస్తూ దూరంగా వినపడుతూన్న చక్రాల చప్పుడు విన్నాను. ట్రైన్‌కు గుడ్‌బై చెప్పేసి, స్టేషన్ నుండి బైట కొచ్చాను వర్షం!

సిగరెట్ నిప్పు చూపుడు వేల్ని గట్టిగా ముద్దెట్టుకొంది. సిగరెట్‌ను నేలమీదకు వదిలేసి, బూటుతో నలిపేసి కోపాన్ని తీర్చుకున్నాను.

నలిగిపోయి బైటకు వచ్చేసిన పొగాకు ముక్కలు చెదరిపోయిన ఆలోచనలులా ఉన్నాయ్.

రమణ్రావ్ పెళ్ళాంతో కబుర్లతో వుండి వుంటాడు. లక్కీఫేలో!

సురేఖ అడుగుతున్నట్లుగా ఉంది—

ఎపుడు తీసుకొని వెళ్తారు నన్ను?'

వచ్చే జీతం రాళ్ళలో. మాటయిరవై పేజేద్దామన్నా గదుల దొరుకవు!

సారీ సురే! క్షమించు!'

వర్షాను జేబులోకి జారవిడిచాను. వర్షం ఆగిపోయి కొన్ని పెకన్లు అయినట్టు ఉంది టైం అయిదూ యిరవై!రోడ్డు మీద అడుగు పెట్టాను ఇరవై గజాల దూరంలో వున్న స్టేజ్ చేరుకుని నుంచున్నాను. బస్సు వచ్చే సందడి లేదు.

లెపిన్ నెంబర్ని అందుకొని దక్కన్ చేరేటప్పటికి, ఆరూపది ఏర్పివే బస్సు వెళ్ళిపోయి అయిదు నిముషాలయింది.

మళ్ళీ గంటకుగాని లేదు నిముషాల్ని ఎలా చంపాలో తెలీకుండా వుంది

సురేఖ గుర్తుకొస్తూంది.

బందర్లో వున్న మూడు రోజుల్లోనూ, సురేఖ మంచితనం తెల్సుకున్నాను. 'మీరు మంచివారు, మిమ్మల్ని భర్తగా పొందటం నా అదృష్టం' అని సర్టిఫికెట్టు మూడో రోజు రాత్రి తీసుకొని భద్రంగా గుండెల్లో దాచుకున్నాను.

'నువ్వూ మంచిదానివే, సురే!'

రాహుల్‌లో 'ప్రిక్టులీఫర్ ఎడల్ట్స్' వున్నట్లుగా గుర్తుకొచ్చింది. రెండుగజాలు వడిచాను. వర్షం! తడిసిపోతున్నాను. చిరాగ్గా ఉంది. వస్తూన్న ఆటోను ఆపి, 'రాహుల్' అన్నాను.

వర్షం పెద్దదవుతూ వుంది.

వర్షం జల్లులో ఎలక్ట్రిక్ దీపాలు డిమ్‌గా ఉన్నాయ్. వెనక్కు వెళ్ళిపోతూన్న దీపం స్తంభాలు చెట్టును గుర్తుకు తెస్తున్నాయ్.

మీటర్ చార్జి పే చేసి, టికెట్ కౌంటర్ దగ్గరకు వెళ్ళి షాక్ తిన్నాను.

లతను చూశాను. నవ్వుతూ మాట్లాడుతూంది. అతనూ లత కళ్ళను ప్రేమతో చూస్తూ వింటున్నాడు.

టిక్కట్ కాగితాన్ని తీసుకొని వెనక్కు తిరిగాను. లత చూసింది నన్ను. నన్నుగా నవ్వాను. తనూ నవ్వింది,

'ఏం మహానుభావా! యిక్కడ ఊడి పడ్డావ్?'

అజ్జర్ వేటర్‌లో పని చేస్తున్నానని చెప్పాను

తనూ చెప్పింది-ఫిలిప్స్‌లో పని చేస్తున్నట్టు.

ఇంగ్లీషులో పరిచయం చేసింది.

'ఇతను మా బాస్. పేరు రామ్మోహన్, రామ్.''

విష్‌చేసి రిక్షయాని అందుకున్నాను.

నాగూర్చి చెప్తూంది—

'యూనివర్శిటీలో ప్రొఫెసర్లంతా పడి వచ్చేవాళ్ళు రామం అంటే. పక్కక్లాస్‌తో బైటపడ్డాడు.'

నవ్వాను. గర్వం నవ్వులో వుందని తెల్సు నాకు థియేటర్‌లోనికి వెళ్లాం. లతకు రెండు ప్రక్కలా కూర్చున్నాము.

సిన్మాను చూస్తున్నా అందులో లీనం అవటం కష్టంగా వుంది. నా ఆలోచనలు లత చుట్టూ తిరుగుతూ యూనివర్శిటీ జీవితాన్ని గుర్తుకు తెస్తున్నాయ్.

* * *

లత బంగారు బొమ్మలా ఉండేది. స్టూడెంటు కుర్రాళ్ళు లత మాట కోసం కాచుక్కూర్చునేవాళ్ళు ఆ రెండేళ్ళూ లత అప్సరస యూనివర్శిటీకి. లత క్లాస్‌కి రానినాడు హుషారు చచ్చిపోయినట్లుండేది. ప్రొఫెసర్ల మొహాల్లోనూ, డిజప్పాయింట్ కనపడేది ఇంట్రస్టుగా లెసన్ సాగేదికాదు.

నాకూ లతతో స్నేహం పెంచుకోవాలని ఉన్నా రిజర్వ్‌డ్‌గా వుండేవాడిని, అందమైన అమ్మాయిలతో మాట్లాడితే ప్రొఫెసర్లు భరించలేరు, ప్రాక్టికల్ మార్క్స్ తీసేస్తారు.అందుకనే రెండేళ్లూ నటించాను. నటనలో గొప్పవాడిననే విషయాన్ని నా మనస్సు గుర్తుకు తెస్తూ ఉండేది అప్పుడప్పుడూ

అమ్మాయిల గూర్చి కబుర్లకూ, కల్చెలర్ ప్రోగ్రామ్స్ పేషాలకూ సాయంకాలం ఆటలూ దూరంగా ఉండేవాడిని. ప్రొఫెసర్ల లిస్టులో మంచివాడిగానూ, పైకి వచ్చే జాతకుడిగానూ పేరు పడ్డాను. క్లాస్ వస్తూందని ముందే ఊహించాను.

జాలరిపేటలోని ఇంపోర్టెడ్ అమృతం



గూర్చి నాకు తెల్సనీ, సెక్స్ విషయం - జాలరిపేట స్వర్గం అనే అభిప్రాయం అనుభవం ద్వారా నాకు ఉందనీ తెలిస్తే, ప్రొఫెసర్లు థర్డ్ క్లాసిచ్చి బైటకు గెంటేసే వాళ్ళు.

రూమ్మేటుకు కూడా తెలీకుండా జాగ్రత్త పడేవాడిని. జాలరిపేటలో బిగింజేసి, హాస్టలుకు వచ్చేసి, దుప్పటి ముసుగు పెట్టి, 'జ్వరం' అనేవాడిని.

పదిరోజుల కోమారు జ్వరం వచ్చి మార్నింగ్‌కల్లా తగ్గిపోవటం ఆశ్చర్యం రూమ్మేటుకు. బ్రతకటం తెలీని వెధవ లంతా తెలివుండే థర్డ్‌క్లాస్‌తో బైట కొచ్చేసి రోడ్డు మధ్యలో మంచుని దిక్కులు చూస్తున్నారు ఇప్పటికీ.

లత అనేది—

'జీవితం అంటే, పుస్తకాల్ని వీపుకు కట్టుకొని తిరగటం కాదు చాలా గమ్మత్తు ఉంది. బ్రతకటం నీకు తెలీదు.'

నవ్వి, అనుకునేవాడిని—

'జీవితం గూర్చి నాకు తెల్సినంతగా నీకు తెలీదు లతా! లైఫ్‌లో మంచి పెటిల్‌మెంట్‌కుగానీ, లేకపోతే బోడి పుస్తకాల్ని చూస్తానా నేను? నా మనస్సు లోని కోరిక నీకు రాక్షసత్వం లతా. నీచి వొడ్డున నీ నడుం చుట్టూ చెయ్యేసి, గుండెలకు నిన్ను అదుముకొంటూ-గాలికి లేచే నీ ముంగురుల్ని చూడాలని వుంది నాకు, ఈ మాట నా మనస్సులోనే ఉన్నంత కాలం బుద్ధిమంతుడ్నీ, నీతి

మంతుడ్ని నేను! పైకనేస్తే రోగ్‌నూ, శీలం లేని వాడ్నీ.

మీ అందర్నీ నా కాళ్ళ క్రిందక్రొక్కే యటం నాకు తెల్సు. ప్రొపెసర్లను బుట్ట లలో కప్పేయటం తెలుసు! జీవితంలో నవ్వటం మాత్రం యిష్టం నాకు అందు కనే నటిస్తున్నాను.

—నాకంటే తెలివయిన చాలా మంది నిక్క మొహాల్తో రిజల్టు పేపర్లో చూస్తూ ఉంటే, మెరిసే కళ్ళ నవ్వుతో యూని వర్శిటీ నుండి బైట కొచ్చేశాను,

• • •

లత భుజం నా భుజానికి తగుల్తూ వెచ్చ చేస్తోంది నన్ను, లతను ఓరగా చూశాను. సిన్మాలో లీనమై ఉంది. శరీరం లోని ఒంపులు కొట్టొచ్చినట్లూ కనపడుతూ లత అందాన్ని చాలా పెంచాయ్, బొమ్మలా నిండుగా వెలిగిపోతూంది లత

ఇంటర్వెల్ అయింది. బయటకొచ్చి కోలాలు త్రాగాం. సిగరెట్ కోసం రోడ్డు మీదకు వెళ్ళిరావటానికి అయిదు నిము షాలు పట్టింది. ఆ నిముషాలలో, లత కోసం ఆరాటం రాక్షసుడిలా నాలో పెరిగి పోతూంది.

లతతో వున్న ఆఫీసంటే జెలసీగా ఉంది అతని మాటల్ని మించేసే పదును మాటలు మాట్లాడి లతను నా వైపు త్రిప్పుకోవాలి.

లత బాస్ ఇంగ్లీషులో మాట్లాడాడు.

'సారీ సర్, నాకు అర్జెంటు పనుంది. వెళుతున్నందుకు ఏమీ అనుకోకండి. లతకు కంపెనీకు మీరున్నారుగా, వెళుతు న్నాను'

లత తలూపింది ఇది నాకు మంచి అవకాశం. నేనూ తలూపాను.

మళ్ళీ కలుస్తానని చెప్పి, వెళ్ళిపో యాడు అతను.

లతా నేనూ లోనికి వెళ్ళి కూచున్నాం. లత చెయ్యి మీద చెయ్యి వేశాను. వెనక్కి

తీసుకోకుండా అలానే చూస్తోంది. నాలో కరెంటు పుట్టుకొస్తూంది సెక్స్ కోసం శరీరం కలవరపడుతూంది సెక్స్ గుర్తుకు రాగానే, నేను మర్చిపోలేని చిన్నప్పటి విషయం గుర్తుకొస్తూ ఉంటుంది.

నేను సెవెన్త్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా తెలుగు మాష్టారంటే పిరికితనం మాకు రాక్షసుడిలా చూపేవాడు. దెయ్యములా నవ్వేవాడు ఆయన క్లాసు నలభై అయిదు నిముషాలూ భయం మాకు. కాంపోజిషన్ పుస్తకం యివ్వటం కోసం ఆయన ఇంటికి వెళ్ళాను. తలుపు దగ్గరకు వేసి ఉంది. బార్లా తెర్చేసి లోనికి అడుగు పెట్టి ఆశ్చర్యపడ్డాను.

—మాష్టారుగార్ని ఆయన పెళ్ళాం కోడుతూంది నన్ను చూసి ఇద్దరూ సిగ్గు పడ్డారు వారి పెళ్ళాం లోనికి వెళ్ళిపోయింది. నాకు మాష్టారు భయపడుతున్నారు వారి పెళ్ళాంగారు నా మనస్సులో మాష్టారుగారిగూర్చిన పిరికితనాన్నే బైటకు లాగేసి, రోడ్డుమీదకు విసిరేసింది. మాష్టారు కంగారుపడ్తున్నారు.

తర్వాత అన్నారు—

'ఒరేయ్! నా పెళ్ళానికి నేనంటే యిష్టంలా భయం కూడానూ! నేను దాన్ని కొట్టటం కోపం వచ్చి అది నన్ను కొట్టటం సెక్స్. పెళ్ళాంతో దెబ్బలు తినేసి వాటేసుకుని పడుకుంటే ఉండే థ్రిల్ లాక్స్ కరెన్సీతో సమానం,'

నవ్వేను!

'నువ్వు కుర్రవాడివి. యీ విషయ మెందుకుగానీ ఎవరితోనూ చెప్పకేం?'

మాష్టారి జుత్తు నా చేతుల్లో వుంది. పిల్లిలా చూస్తున్నాడు రహస్యాన్ని భద్రంగా నా హృదయంలోనే ఉంచుకొన్నందుకు ప్రతిఫలంగా రెండేళ్ళూ తెలుగులో ఫస్టు నేను.

—లత చేతిమీద నా చెయ్యి అలాగే ఉంది లత కళ్ళల్లో మెరుపు కనబడుతూంది. నేనంటే యిష్టంగా ఉండి ఉంటుంది. లతను గెల్చేయాలి!

రోడ్డు మీద కొచ్చి మంచున్నాం

లతను అడిగాను—

'మోతీలో మీల్స్ తీసుకుందామా?'

మంత్రిగారి దర్శనార్థం ఒక గుంపు వొచ్చింది సెక్రటరీ వొచ్చి "మిమ్ము చూసేందుకు ఒక తండా రాజకీయ బాధితులు వొచ్చారు సార్!" అన్నాడు.

మంత్రిగారు కిటికీలోంచి చూసి "రాజకీయ బాధితులా! ఇంతమందా! వీళ్ళ పేర్లుకూడా మనం విని ఉండలేదే!" అన్నారు.

"వీళ్ళంతా కొత్త రాజకీయ బాధితులు సార్! తమ రాజకీయాలు వీళ్ళను తెగ బాధిస్తున్నాయట!" అన్నాడు సెక్రటరీ!

'పీ యిష్టం!'

నడుస్తున్నాం. ఆకాశంవంక చూశాను. నక్షత్రాలు మెరుస్తున్నాయి మేఘాల జాడ తెలీకుండా ఉంది.

లత నా ప్రక్కన ఉంది. ఇపుడు వర్షం పడితే బాగుండును. వర్షం, నీళ్లు, వలీ-వంటరి ఆడదాన్ని గెలవటానికి మొగాడికి పనికివచ్చే ఆ యుధాలు 'వెధవ వర్షం! కురవడం లేదేం!

భోంచేస్తూ ఉండగా ఆడిగింది.

'పెళ్ళయిందా నీకు?

నా ప్లాన్ నక్సస్ చెయ్యాలి.

'ఇంకా కాలేదు. నీలాంటి అందమైన అమ్మాయి దొరకాలి కదా నాకు?'

నవ్వింది. సొట్ట బుగ్గలు!

'మరి నీ విషయం?'

నా కళ్ళల్లోకి చూసి తలొంచుకుంది

'చెప్పాల్సింది చాలా ఉంది. మా ప్లాట్‌కు వెళ్ళిం తర్వాత, తీరుబడిగా చెప్తాను.'

నా అదృష్టం ఇపుడు నా మాటల్లో ఉంది. జాగ్రత్తగా మాట్లాడి-ట్రాప్‌లో పడేయాలి

బైటకొచ్చి నుంచున్న తర్వాత అన్నాను—

'టాక్సీలో వెళదామా?'

'చాలా దగ్గరే-నడిచి వెళదాం.'

ఆకాశం వంక ఆశగా చూశాను.

వర్షానికి బుద్ధిలేదు. ఖరీదు నిముషాల్ని తన అమృతం జల్లుతో తడిపేసి లతలో ఎక్సైట్‌మెంట్‌ను తెస్తే ఎంత బాగుండును?

—లతతో నడుస్తూంటే వర్సులోని సురేఖ బరువుగా వుంది. తప్పుగా ప్రవర్తిస్తూ నా వైవాహిక జీవితాన్ని ఖూనీ చేస్తున్నాను కానీ నాలోని రాక్షసుడికి శాంతి జరగాలి. వాడు నన్ను ఆట పట్టిస్తున్నాడు.

'ఏమిటీ ఆలోచిస్తున్నావ్?'

'ఏం లేదు' నా మాటల్లో తొణుకుదల బైటపడుతుందని భయం అందుకనే పొడి మాటలు.

త్రీస్టెయిర్స్ బిల్డింగ్ ముందు ఆగి, 'ఇందులోనే ప్లాట్' అంది. నవ్వాను.

గది తలుపు తెరిచి స్విచ్ నొక్కింది. మెర్క్యూరీ బల్బు వెన్నెల కాంతి నిస్తూంది. గది బాగుంది.

డబుల్ కాట్ మంచం గదికి మూలగా ఉంది. అది నాకు అర్థం కాని ప్రశ్న! ఖరీదుగల వస్తువులు చాలా ఉన్నాయ్. లత బ్రతుకు కొంచెంగా అర్థం అవుతూంది. నాకు చాలా సుఖవు ఏర్పడింది.

సోఫాలో కూర్చున్నాను. లత రెండో గదిలోనికి వెళ్ళింది. లేచి మంచాని కిటికీ తెరిచాను. ఆకాశం వంక తలెత్తిచూశాను. వర్షం జాడ తెలీకుండా వుంది. టైం గడుస్తూంది. పెకన్ల ముల్లు నిముషాల ముల్లులా తిరుగుతున్నట్లుగా ఉంది.

లత రెండు చేతుల్లోనూ రెండు కప్పులతో వచ్చింది. కూర్చున్నాను. తనూ

వచ్చి నా ప్రక్కగా కూర్చుంది ఓ కప్పు అందుకుంటూ లత చేతి వ్రేళ్ళను తాకాను నవ్వింది. లత ఉల్లిపొరలాంటి దుస్తులలో ఉంది. లత అందం పూర్తిగా పిచ్చిగా ఉంది నాకు. లత మొహంమీదకు వంగాను ప్రక్కకు తప్పుకొంది. నవ్వుతూ 'కాఫీ తాగు, అల్లరి చెయ్యకుండా.' అంది.

నవ్వుతూంది యింకా. నేనూ నవ్వి కాఫీని సిప్ చేస్తూ, కళ్లార్పకుండా చూస్తున్నాను లత వంక

లత మాట్లాడింది—

'నాలో చదువు నాలో విజ్ఞానంతోబాటూ అహంభావాన్ని పెంచేసింది నాలో. నా అందం నాలో గర్వాన్ని పెంచి నాశనం చేసింది నన్ను.'

వింటున్నాను.

'నాకు జరిగిన పెళ్ళి కలలా అన్పిస్తూంది ఇప్పటికీ. భర్తగార్ని తిట్టకూడదు గానీ-అంతకంటే కసి నాలో దెయ్యంలా పెరిగిపోయింది. నాకూ కోరికలుంటాయనీ, నా వ్యక్తిత్వం అంటే నాకు చాలా యిష్టమనీ తెల్సికూడా నన్ను యంత్రంలా చూసేవాడు నా అందం భయం ఆయనకు కొంతకాలం నిరీక్షణ, నాలో జుగుప్సనీ క్రోధాన్నీ పెంచిందిగానీ-ఆయన వద్ద తులకు యిమిడి పోలేదు నేను. చివరికి ఓర్పు నశించి తన్ని తగలేశాను అంటే - నీకూ నాకూ చాలా దూరం మన జీవితాలు రెండు దార్లవి' అని చెప్పేసి వచ్చేశాను.

లత మొగుడ్ని వదిలేసి వచ్చేసిన అడది నాలోని రాక్షసుడికి చెప్పాను. 'గెలుపు నీదే డియర్'

'నేను చేసింది తప్పుడు పని అనిపిస్తూంది ఇపుడు నేనే చేతుల్తో నన్ను బైటకు గెంటేసుకున్నాను బాధపడి లాభం ఏమిటీ యిప్పుడు?'

లతకు దగ్గరగా జరిగాను భుజం మీద చెయ్యి వేశాను తలొంచుకుంది. లతను దగ్గరకు తీసుకుంటున్నాను. తలెత్తి నా వంక చూసింది

"ఒకరికి అమృతప్రాయమైనది యింకొకరికి విషతుల్యము కావచ్చును."

—లూక్రీషియస్.

'పెళ్ళి చేసుకుంటానా నన్ను?'

లత మాట్లాడిన మాట వణుకుగా వుంది నాకు. నా చెయ్యి లత భుజం మీద వణుకుతూంది. దూరంగా జరిగిన లత కళ్ళ వంక బెదురుగా చూశాను. లత కళ్ళల్లోని తీక్షత, నన్ను మాడ్చివెయ్యదు కదా అన్పిస్తూంది. దోషిలా తలొంచుకున్నాను.

'నీకు నేనూ యీ రాత్రికి కావాలంటే, నా పాతి వ్రత్యంతో పని లేదు గానీ నీకు, జీవితాంతం నీ పెళ్ళాంగా నన్ను ఊహించుకొమ్మంటే, పాతి వ్రత్యం అడ్డొచ్చి భయపెడ్తూంది కదూ నిన్ను?'

'నీ కేం, బరితెగించిన దానివి.'

లత నవ్వు వింటూంటే, విచ్చెక్క-లేదు గదా అన్పించింది.

'నీ చదువూ, సంస్కారం, ఖరీదు బట్టల వెనుక మోసు ఉంది నీ మనస్సు నీ వయస్సంత ఎదిగి, పరి పూర్ణత చెందా లంటే, నీ జీవితం చాలదు. ఒంటరిగా కనపడ్డ ఆడదాన్ని పువ్వులా నలిపేసి, కోరికను తీర్చేసుకొని, రోడ్డు మీదకు అడుగు పెట్టాలనే నీ ఆలోచనను అరణ్యా ల్లోనికి గెంటేస్తే గానీ-నువ్వు మనిషిని కాలేవు!''

నాలో ఉద్రేకం, కోపం, సెక్స్ కోసం మాటలు పడాలంటే తల వొంపుగా ఉంది. చెదిన ఆడదీ నా వ్యక్తిత్వాన్ని వెక్కిరిస్తూ వుంటే, కోపంగా ఉంది!

'షటప్.'

'ఏం మహానుభావా! కోపం కూడా తెల్సే నీకు? నిన్ను బైటకు గెంటేసి తలు పేసుకో గలను కానీ, నువ్వు తెల్సుకో వాల్సిన నిజం-నా అభిప్రాయాన్ని చంపే నీవ నిజం వొకటుంది,?''

లత మాట అర్థం కాకుండా ఉంది.

టేబుల్ సొరుగు తీసి, ఇన్లండ్ ఉత్త రాన్ని నా చేతుల్లో పెట్టి, నవ్వుతూ చూస్తోంది.

ఉత్తరం నా మీద పోటీ పడ్తూంది.శరీ రం వణుకుగా ఉంది ఖర్చిఫ్‌తో మొహాన్ని అద్దుకొని, మళ్ళీ చదివాను-

లతా-

నా పెళ్ళికి కూడా వచ్చే తీరిక లేదు కదూ నీకు? నిజంగా నా మొగుడ్ని చూస్తే యీర్ష్య పడతావే నువ్వు. అంత మంచి హృదయం కలవాడివీ, సంస్కార వంతుడ్ని,నా భర్తగా పొందటంనాఅదృష్టం. నా మొగుడ్ని గూర్చి గొప్పలు చెప్పకో వటం కాదు గానీ-ఆయన హృదయం నిండా నేనే ఉన్నానే.నేను దేవతను వారికి. అంత కంటే స్త్రీకి కావాల్సిన సుఖం, గౌరవం ఏమున్నాయంటావ్? నాకు దేవుడు నా భర్త. అన్నట్లు.

తొందర్లోయిల్లు దొరగ్గానే- వారు వచ్చి తీనుకు వచ్చేస్తారు. నిన్ను కల్సినపుడు నా మాటల్లో వాటిని గూర్చి చెప్పాల్సింది చాలా ఉంది.

తొందర్లో కలుద్దాం! అన్నయ్యగార్కి-నమస్కృతులు!

సురేఖ

నా ఆలోచనలు గజి బిజిగా ఉన్నాయ్. లతను చూడాలంటే సిగ్గుగా ఉంది. తన స్నేహితురాలు యీ నగరంలోనే ఉన్నట్లూ, పేరు లత అనీ-సురేఖ మాట మాత్రంగా నాతో అని వుంటే, ఇంతటి క్లిష్ట మైన పరి స్థితులలో ఇరుక్కునే వాడిని కాదు. ట్రావ్ పన్నేసి, నా అసలు రంగును కని పెట్టేసింది లత. తన తెలివితో- వెధవను చేసేసింది నన్ను!

'నువ్వూ, అర్థినరీ మొగాడివేనీ దేవు డివి కాదనీ, నీలోనూ బలహీనతలు ఉన్నాయనీ, నీ పెళ్ళాం గారికి ఉత్తరం వ్రాస్తావా మరి?'

మాటలతో హింసిస్తూంది. నా జుత్తును తన చేతుల్లో యిరుకిందుకొని అదిస్తోంది. నేను చేసిన పొరపాటు పనికి మానసికంగా చావాల్సిందే. సురేఖ మొహాన్ని ఎలా చూడగలను నేను? నా బుర్రలోని ప్రశ్నలు నాకు పిచ్చి పట్టించినా బాగుండును!

క్షమించమని లత ప్రాధేయపడితే?

నాలో చైతన్యం లేదు. నా గుండెలలో మరో గర్వం లేదు. నా మొహంలో నిజాయితీ చూపులు లేవు.

లత చెప్తూంది.

"సురేఖా నేనూ చిన్నప్పటి నుండీ నుంచి స్నేహితులం. నాలో తెలివుంటే. అమాయకత్వం మరుగు దాని కుంది జీవితంలో, రోజుల్ని ఎలా గడిపేస్తుందన్న ప్రశ్నే బాధించేది నన్ను. నువ్వు మొగుడిగా రంగం మీదకు ప్రవేశించావని తెల్సి ఎంతగా ఆనందించానో తెల్సా? మన, యూని వర్సిటీ జీవితం రెండేళ్ళూ ఒక తప్పు కూడా చేయకుండా, నీ వ్యక్తిత్వానికి పదును పెట్టేసి-మా అందరి దగ్గరా నుంచి పేరును సంపాదించుకున్న నువ్వు, సురేఖ భర్తవి. సురేఖ అదృష్టవంతురాలు'

నా మనస్సు సిగ్గు పడుతూంది.

'సురేఖ ఉత్తరం చూచి యీర్ష్య పడక లేదు గానీ, దాని జీవితం రంగుల కలలా

ఉన్నందుకు సంతోషించాను. కానీ, దుర్మార్గుడివి. నా చక్కటి సంతోషాన్ని చంపేసావ్!

లేచి నుంచున్నాను. నా చేతులు పట్టుకొని ప్రాధేయ పడ్తుంది-

'మా సురేఖ అమాయ కత్వాన్ని అలుసుగా తీసుకొని అన్యాయం చెయ్యకేం దాన్ని?'

లత మంచి తనం నా బలహీనతల్ని నా లోంచి పెళ్లగించి లాగేస్తోంది

లత అంది-

'రామం! నీ గూర్చి మా వారికి చాలా గొప్పలు చెప్పేదాన్ని. నువ్వు పై మెట్టులో ఉన్నట్లూ, వీళ్ళంతా క్రింద మెట్టులో ఉన్నట్లూ మాట్లాడేసి నవ్వేసే దాన్ని. ఆయన ఒప్పుకునే వారు కాదు. తను మొగవాడు కాబట్టి, మొగవాడిలో ఉండే బలహీనతలు తనకు తెల్సనీ, నా అభిప్రాయం మార్చేసుకోమని, చెప్తువుండే వాళ్ళు. నేను నవ్వేసే దాన్ని ఆయనకు కంపరంగా ఉండేది.'

లత పన్నిన ట్రాప్‌ను వింటున్నాను

'యీ రోజు నువ్వు కనపడగానే, నిన్ను చూపించి చెప్పాను. వెంటనే ప్లాన్ వేశారు. తన మాటను నిరూపిస్తానన్నారు. వొప్పుకున్నాను'

'ఎలా నటించాను రామం, నేను?

నటించటంలో గొప్పవాడి ననే నా ఆలోచనకు లత నటన తినేసింది. లతకు సారీ చెప్దామని ఉంది. కానీ, నా కంఠం నా మాటల్ని నొక్కేస్తోంది.

'తూర్పో రామం, కాపీ త్రాగి వెళుదువు గాని!'

లతను అనుమానించాను. తప్పుడుగా ఊహించానని అయినా, తన దయను నా మీద చూపిస్తోంది, లత ఆతిథ్యానికి నేను ఎలా తగుదునని నా మనస్సుకు చెప్పుకోనూ?

నా కళ్ళలో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయ్‌నాలో దుఃఖం. అతికష్టం మీద మాట్లాడాను-

'యీ రోజు నా జీవితంలో మలుపు. నాలోని రాక్షసుడిని చంపేసినందుకు నీకు ఋణపడి ఉంటున్నాను. నీకు క్షమాపణ ఎలా చెప్పాలో అర్థంకాకుండా ఉంది'

నవ్వుతూ చూసింది లత. ఆ చూపులో ఆప్యాయత ఉంది. క్షమించానన్న మాట ఉంది. నా మీద జాలీ ఉంది!

వెళుతున్నానని చెప్పి, గది బైట కొచ్చాను. లత కూడా వచ్చి తలుపు దగ్గర నుంచొని చూస్తూంది నన్ను. మెట్లు దిగి క్రింద కొచ్చాను.

వర్షం!

వర్షంలో రోడ్డు పిరికి వాడి మనస్సులా చీకటిగా ఉంది. నడుస్తున్నాను. వర్షంలో తడిసి పోతున్నాను. వర్షం నీళ్లు చల్లగా తగులుతూ ఉంటే, చలిలో వాణికి పోతున్నాను. అంత చలిలోనూ, నాలో దుఃఖం నా కళ్ళవెంట కారే నీటిని చేతి వ్రేలితో తుడిచేసి, 'క్షమించు సుధే' అను

కున్నాను!

-యీ రోజు కుర్సిన వర్షం, నా రంగును బైట పెట్టేసి, నాలోని రాక్షసుడిని బైటకు గెంటేసి, మనిషిని ఆస్థానంలో ప్రతిష్ఠించింది. నా నటనా, నా గర్వం నన్ను అధం పాతాళానికి త్రొక్కేస్తూ నన్ను చెడ గొట్టేస్తూంటే, వర్షం నన్ను పాతాళంలో స్థిరపడకుండా కాపాడింది

యివ్వాళ వర్షం లేకుండా ఉంటే-

పింప్రేలో, విరల్ గదిలో, వాడి మిల టరీ రమ్మును తాగుతూ, ప్లాష్ ఆడేస్తూ, నా నటనకూ, గర్వానికి పదును పెట్టేసు కుంటూ రోజుల్ను నెట్టేస్తూ నరకం బ్రతు కును రుచి చూస్తూనే ఉండే వాడిని.

-వర్షంలో తడిసిపోతూనడుస్తున్నాను. మంచి మిత్రుని స్నేహం మాటల్లా-వర్షం చినుకులు నన్ను తడిపేస్తూ, నా మన స్సును తేలిక పరుస్తూంది.

తలెత్తి ఆకాశం వంక చూశాను. వర్షం నీళ్ళు నా కంటి రెప్పల మీద పడుతూంటే కళ్ళు మూసుకొని నిండు మనస్సుతో, ఆనందంతో అనుకొన్నాను-

'థాంక్స్ టు రైన్ ఫర్ సేవింగ్ మి ఫ్రం దిడూమ్!' *

యుద్ధమూ—శాంతీ

ఇద్దరు సోల్జర్లు ముసుగులు తన్ని ఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తూ పడుకున్నారు

'ఈ యెరవ సైన్యంలోకి నువ్వెలా జొరబడ్డావు గురూ?' అన్నాడొకడు పక్క వాడితో

'ఏముందీ, నాకా పెళ్ళికాకేదు బావర బందీకేసు యుద్ధమంటే నర్వాపుట్టింది. అంతే చేరిపోయేను మరి నువ్వో సుబ్బారావూ!' సుబ్బారావు ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చి ఇలా అన్నాడు నాకు పెళ్ళి అయింది. భార్యా రత్నం వుంది శాంతి అంటే నాకభిమానం. అందుకే సైన్యంలో చేరిపోయేను.'